క్లుప్తంగా

హుండీ లెక్కింపు



హుండీ లెక్కింపు చేస్తున్న సిబ్బంది

పుత్తూరు: స్థానిక శ్రీకామాక్షీ సమేత శ్రీసదాశివేశ్వ రస్వామి ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. గత ఏడాది మార్చి 30వ తేదీ నుంచి జనవరి 2వ తేదీ వరకు రూ.5,84,189 ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ ఈఓ రామచంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రమేష్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుమనప్రియ పాల్గొన్నారు.

జీడీ నెల్లూరు మండల కమిటీ కన్వీనర్‌గా పూర్ణచంద్రారెడ్డి



గంగాధర నెల్లూరు: వైఎస్సార్ సీపీ మండల కమిటీని పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నియమించారు. పార్టీ జీడీ నెల్లూరు మండల కన్వీనర్‌గా పూర్ణచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా బండి రాజా రమేష్, పుష్పరాజ్, ప్రధాన కార్యదర్శులుగా వరదరాజులు రెడ్డి(పెద్దిరెడ్డి), ఆబు, ఏకాంబరం, కోశాధికారిగా హేమశేఖర్‌రెడ్డి, కార్యదర్శులుగా బలరాం రెడ్డి, మదన్, నరసింహులు నాయుడు, నీరజాక్షులు రెడ్డి, చిట్టి బాబు, సుధాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ప్రభాకర్ రెడ్డి, సోమశేఖర్ ఆచ్చారి, యుగంధర్ రెడ్డి, కేశవులు రెడ్డి, మహేశ్, గోవింద రెడ్డి, సుబ్రమణ్యం, అశోక్, శేఖర్ రెడ్డి నియమితులయ్యారు.

సబ్సిడీపై కోళ్లు పంపిణీ



కోళ్లు పంపిణీ చేస్తున్న వెలుగు అధికారులు

పుత్తూరు: మహిళలు ఆర్థికాభివృద్ధి సాంధిచాలనే లక్ష్యంతో సబ్సిడీపై కోళ్లు పంపిణీ చేసినట్లు వడమాలపేట వెలుగు ఏపీఎం మునికృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని రామసముద్రంలో వైఎస్సార్ క్రాంతి పథం కింద 50 యూనిట్లకు చెందిన లబ్ధిదారులకు కోళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కిలో బరువు గల 11 కోళ్లను ఒక యూనిట్‌గా సబ్సిడీ పోను రూ.3 వేలు చొప్పున అందజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భానుమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు నందయ్య, లబ్ధిదారులు, సీసీలు పాల్గొన్నారు.

జల్లికట్టు నిర్వహిస్తే చర్యలు



ఆముదాలలో ప్రజలతో మాట్లాడుతున్న ఏఎస్ఐ

పాలసముద్రం : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో ఎక్కడైనా జల్లికట్టు, పేకాట, కోడి పందేళ్లు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఏఎస్ఐ మురుగేష్ తెలిపారు. బాలక్రిష్టాపురం, ఆముదాల, రంగాపురం గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రశాంత వాతారణంలో జరుపుకోవాలని సూచించారు. మద్యం తాగి గ్రామాల్లో గొడవలు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు



తనిఖీ చేస్తున్న ఎస్ఐ రామకృష్ణశాస్త్రి

వెదురుకుప్పం: ప్రభుత్వ నిర్ణయించిన ధరకంటే అధికంగా మద్యాన్ని అమ్మితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చిత్తూరు మద్యం డిపో ఎస్ఐ రామకృష్ణ శాస్త్రి హెచ్చరించారు. మండలంలోని వెదురుకుప్పం, పచ్చికాపల్లం గ్రామాల్లో ఉన్న మద్యం దుకాణాలను ఆయన బుధవారం తనిఖీ చేశారు. మద్యం బాటిళ్ల నిల్వ, అమ్మకాలకు సంబంధించి ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ మద్యం అమ్మకాల్లో అక్రమాలు జరిగితే ఉపేక్షించేది లేదని సూచించారు. ఆయన వెంట పరిశీలనాధికారి కుమార్ జన్నాన్, పర్యవేక్షకులు ఉన్నారు.

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



గర్భిణికి వైద్య సేవలందిస్తున్న డాక్టర్ మోహన్‌కృష్ణ

పాలసముద్రం: స్థానిక పీహెచ్‌సీలో బుధవారం గర్భిణులు, చిన్నారులు వైద్యాధికారి మోహన్‌క్రిష్ణ వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. చిన్నారులకు క్రమం తప్పకుండా టీకాలు వేయాలన్నారు. గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ మురళి, సుశీల, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



ఈ అవ్వపేరు మునియమ్మ.. ముడిపల్లికి చెందిన ఈ అవ్వను పొద్దుపొడవకముందే వలంటీర్ రోజారమణి నిద్రలేపి రూ.3000 పెన్షన్ అందజేశారు. తెల్లారకముందే ఇంటి వద్దకే వచ్చి ఫించను అందజేయడంతో అవ్వ ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. తనకు ఇద్దరు కుమారులు ఉంటే ఒక కుమారుడు చనిపోయాడు. ఇంకో కుమారుడు తమిళనాడులో ఉన్నాడు. ఈమె ఇక్కడ ఒంటరిగానే ఉంటోంది. తనను ఆదుకుంటున్న దేవుడు జగనన్న అంటూ తన గుడిసెలో దేవుడి ఫొటో పక్కనే అతికించిన మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్‌ను చూపిస్తూ దండంపెట్టింది. తనను ఆదుకునే మూడవ కుమారుడు జగన్ అంటూ ఆనందపడింది.

ఆస్పత్రికెళ్లి వృద్ధుడికి పింఛన్ అందిస్తున్న వలంటీర్



అవ్వాతాతల కళ్లల్లో ఆనందం

- గతంలో పెన్షన్ అంటేనే టెన్షన్
- నేడు ఇంటి తలుపుతట్టి అందిస్తున్న వలంటీర్లు
- వేకువ జామునే ఇంటికి వస్తున్న కానుక
- ఆస్పత్రిలో ఉన్నా పింఛను అందిస్తున్న వలంటీర్లు



వృద్ధులకు నమస్కరిస్తున్న మంత్రి రోజా



నూతన లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న మంత్రి ఆర్కే రోజా

నగరి: నాలుగున్నరేళ్లగా పడిగాపులు... ఎదురుచూపుల బాధ పోయింది. పొలంలో ఉన్నా.. పనుల్లో ఉన్నా... చికిత్స నిమిత్తం సుదూర ప్రాంతాల్లోని ఆస్పత్రిలో ఉన్నా.. పింఛన్ ఠంఛనుగా వచ్చేస్తోంది. జీతాలన్నా ఒక రోజు ఆలస్యమవుతాయేమో అని ఒకటో తేదీనే వైఎస్సార్ పెన్షన్ కానుక అందుతోంది. వలంటీర్లు ఇంటికొచ్చి తలుపుతట్టి నిద్రలేపి పెన్షన్ అందిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఉన్న రూ.2 వేల పింఛన్‌ను దశలవారీగా రూ.3వేలకు పెంచుతామన్న హామీని అంచెలంచెలుగా ప్రభుత్వం అమలుచేసింది. పెంచిన పెన్షన్ ప్రతి పల్లెలోని అవ్వాతాతలు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, వికలాంగులకు ఆనందాన్ని పంచింది.. పండుగ వాతావరణాన్ని తెచ్చింది.

టీడీపీ పాలనలో ఇలా...

టీడీపీ పాలనలో పింఛన్ అంటేనే టెన్షన్ పడే పరిస్థితి ఉండేది. లబ్ధిదారులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొన్ని నెలలు, పోస్టాఫీసుల వద్ద కొన్ని నెలలపాటు నిరీక్షించే పరిస్థితిని అప్పటి ప్రభుత్వం కల్పించింది. అలా వారు చెప్పిన చోటకు వెళ్లినా వివిధ కారణాలతో గంటల తరబడి పడిగాపులు కాసేవారు. బయోమెట్రిక్ మెషీన్‌లో వేలిముద్ర సరిగే పడేది కాదు. అనేకసార్లు ఆ బయోమెట్రిక్ మెషీన్‌కు సిగ్నల్ లేదంటూ సాయంత్రం వరకూ ఉండాల్సి వచ్చేది. ఒక్కోసారి రెండు రోజులపాటు తిరగాల్సివచ్చేది. దూర ప్రాంతంలో ఉండే ఈ కార్యాలయాలకు ఆటోలకు చార్జీలు చెల్లించి వెళ్లి రావాల్సి వచ్చేది. దీంతో వికలాంగులకు, వృద్ధులకు పింఛన్ తీసుకోవడం అంటే అదో నరకప్రాయంగా ఉండేది.

ప్రస్తుత ప్రభుత్వంలో..

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ కష్టాలకు చెక్ పడింది. పింఛన్ అందుకోవడం సులభతరమైంది. వేకువజామునే తలుపు తట్టి మరీ పింఛన్ అందిస్తున్నారు. ఏ కారణం చేతైనా పింఛన్ రాకున్నా సచివాలయ వ్యవస్థ ద్వారా సమస్యను త్వరగా పరిష్కరించే మార్గం సుగమమైంది. ఒక వైపు ఉన్న పెన్షన్లను సక్రమంగా అందిస్తూ, కొత్త పెన్షన్లను మంజూరు చేస్తోంది.

నేడు అర్హులందరికీ లబ్ధి

నగరి: ఈ ప్రభుత్వం కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మంత్రి రోజా తెలిపారు.నగరి బస్టాండ్ ప్రాంగణం, వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో ఆమె పాల్గొని, ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, ఎంపీపీ భార్గవి, మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి, ఎంపీడీఓ లీలామాధవి, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, నగరి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ మురళి, రూరల్ మండల స్పెషల్ ఆఫీసర్ వాసు, డీఎల్‌డీఓ బాబు తదితరులు పాల్గొన్నారు.



దేశూరుఅగ్రారం పోస్టాఫీసు వద్ద పడిగాపులు కాస్తున్న పింఛనుదారులు (ఫైల్)



దివ్యాంగురాలికి ఇంటివద్దే పెన్షన్ అందిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్

పెంచుతారో లేదో అనుకున్నాం



“ ఎన్నికల సమయంలో ప్రతి ఏడాది పింఛన్ రూ.250 పెంచి ఇస్తామని అంటే అందరూ చెప్పేదా కదా పెంచుతారో లేదో ప్రస్తుతమున్న పెన్షన్ వస్తుంది అనుకున్నా. అయితే చెప్పిన మాట ప్రకారం నడుచుకుంటున్న సీఎంను ఇప్పుడే చూస్తున్నాం. మాలాంటి వృద్ధుల గురించి ఆలోచించేందుకు ఒక వ్యక్తి ఉన్నాడంటే అది సీఎం జగన్ మాత్రమే అనిపిస్తోంది. ఇంటివద్దకే వెతుక్కుంటూ పెన్షన్ వస్తోంది. మునుపటిలా మాకు అక్కడికీ ఇక్కడికీ వెళ్లే ప్రయాసలు తప్పాయి. సీఎం జగన్ చల్లగా ఉండాలి.

– సంగినమ్మ, ఆలపాకం దళితవాద, విజయపురం మండలం

ఆనందం మాటల్లో చెప్పలేనిది



ఇచ్చిన మాట ప్రకారం సీఎం ఈ నెల నుంచి పింఛన్ పెంచడం ఆనందంగా ఉంది. నాలాంటి సామాన్యులకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. చిన్నతనం నుంచి కూలి చేస్తూ వచ్చా. ప్రస్తుతం వయోభారం కారణంగా పనులకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. నా సొంత ఖర్చులకు, మందుల ఖర్చులకు ఈ డబ్బులే ఉపయోగపడుతున్నాయి. ప్రస్తుతం రూ.250 పెంచి ఇవ్వడం నాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. సీఎం చేస్తున్న సాయం మరువలేనిది. ఆయనకు కతజ్ఞతలు.

– కె.మునెమ్మ, ముడిపల్లి, నగరి మండలం

స్వయంగా పింఛన్ పంపిణీ చేసిన మంత్రి రోజా



మంత్రిని ఆప్యాయంగా పలకరిస్తున్న వృద్ధురాలు

నగరి : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్‌ను మంత్రి ఆర్‌కే రోజా స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ అందించడంతో లబ్ధిదారులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. దీంతో వారు మంత్రిని ఆత్మీయంగా ఆశీర్వదించారు. మంత్రి బుధవారం పద్మావతి నగర్‌లోని వృద్ధులకు స్వయంగా వెళ్లి అందించారు. ఆ పింఛన్ ఎలా ఉపయోగపడుతోందో అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ అందిచిన మంత్రిని వృద్ధులు ఆప్యాయంగా ముద్దాడుతూ, ఆశీర్వదిస్తూ, నమస్కరిస్తూ వారి ఆనందాన్ని పంచుకున్నారు.

నేడు మంత్రి పర్యటన

నగరి : నియోజకవర్గ పరిధిలో గురువారం జరిగే పలు సంక్షేమ, అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మంత్రి ఆర్కేరోజా పాల్గొనున్నారు. ఉదయం పుత్తూరు మున్సిపాలిటీలో రూ.3 వేలు పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం విజయపురం మండలం పన్నూరులో రూ.33 లక్షలతో జిమ్ భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించే రూ.3 వేలు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో చంద్రమౌళి

విజయపురం (నగరి) : గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైస్ఎంపీపీ బాలాజీ అన్నారు. మండల కార్యాలయంలో బుధవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ జమున అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అభివృద్ధి సంక్షేమం చర్చించారు. ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం నిధులు వచ్చినట్లు ఆయన తెలిపారు. రోడ్ల నిర్మాణం, మరమ్మతు పనులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ ద్వారా 100 వందరోజులు పనులు కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. తుపాన్ బాధితులకు సాయం అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్రాయులు, ఆర్‌బీకే చైర్మన్ గుణశేఖర్, సర్పంచ్, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ



పుత్తూరులో పౌష్టికాహారం స్వీకరిస్తున్న గర్భిణులు

పుత్తూరు: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి బుధవారం పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులకు రోజా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. పరీక్షల నిమిత్తం వేచివుండే సమయంలో గర్భిణులు భోజనానికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా పుత్తూరు, నగరి ప్రభుత్వ ఆస్పత్రుల్లో పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం చికిత్స నిమిత్తం వచ్చిన గర్భిణులకు, వారి సహాయకులకు ఆహారాన్ని అందించారు. కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు నారాయణస్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం





తులసి యాదవ్, మణి

పాలసముద్రం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కమిటీలను నియమించారు. పాలసముద్రం మండల అధ్యక్షుడుగా తులసి యాదవ్, ఉపాధ్యక్షుడిగా నరసింహులు, అంబేద్కర్, జనరల్ సెక్రటరీలుగా పళని, రవిరెడ్డి, సునీల్, సెక్రటరీలుగా పద్మనాభనాయుడు, బాబు, వాసురాజు, చిన్నబ్బరాజు, వెంకటేష్‌రెడ్డి, అరుల్‌నాథన్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సుధాకర్, సిద్ధమండడి, వేణు, నరసింహ, పురుషోత్తమరాజు, శేఖర్, పద్మనాభనాయుడు, మురళి, మండల కోశాధికారిగా గురుప్రసాద్‌ను నియమించారు.

ఎస్సార్‌పురం మండల అధ్యక్షుడిగా మణి

శ్రీరంగరాజపురం : మండల పార్టీ అధ్యక్షులుగా మణి, ఉపాధ్యక్షులుగా గోవిందరెడ్డి, తోటి బాబు, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్‌రెడ్డి, బాలకృష్ణ యాదవ్, మునికృష్ణ, కోశాధికారిగా కుప్పయ్య, జాయింట్ సెక్రటరీలుగా రమేష్, ఉమాపతి, లోకనాథరెడ్డి, జయపాల్, అల్లిముత్తు, సునీత, కార్యవర్గ సభ్యులుగా స్నేహ, ఈశ్వరి, ద్రాక్షాయిని, రఘు, గిరిబాబు, రాము, బుజ్జి, సోము, హరి నియమితులయ్యారు.

నేడు పింఛన్ల పంపిణీ

యాదమరి: మండల కేంద్రంలోని ప్రైవేటు కల్యాణ మండపంలో పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ శివరాజ్ తెలిపారు. ఉదయం 9 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి, ఎంపీపీ సురేష్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. దీనికి లబ్ధిదారులతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు మామిడి రైతులకు అవగాహన

ఐరాల: మండలంలోని మామిడి రైతులకు గురువారం మామిడి తోటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించనున్నట్లు మండల ఉద్యానశాఖ అధికారి సాగరిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో కామినాయనపల్లె శ్రీ వీరాంజనేయస్వామి ఆలయ ఆవరణలో అవగాహన కార్యక్రమం జరుగుతుందన్నారు. మామిడిలో పూత, పిందె దశలో సస్యరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు.

మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

పాలసముద్రం : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అవ్వాతాతలకు పింఛను విడతల వారీగా పెంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు రూ.3 వేలు చేశారని జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్ తెలిపారు. బుధవారం పాలసముద్రంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హుల ఇళ్ల ముంగిటకే వలంటీర్లు పింఛన్లు అందజేస్తున్నారని, టీడీపీ పాలనలో దీనికి భిన్నంగా ఉండేదన్నారు. ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఆర్బీకే చెర్మన్ పోలయ్య, భాస్కర్‌రెడ్డి, మహేష్ బాబు, సుబ్రమణ్యరెడ్డి, చంద్రశేఖర్‌రాజు, ధనంజయులు, సుమన్, వరదరాజు, చిన్నపయ్యన్, రవిరెడ్డి, షణ్ముగరెడ్డి, గురుప్రసాద్, అరుల్ పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ ఆవిష్కరణ




ఎస్టీయూ క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న ఎంఈఓ బాలసుబ్రమణ్యం

పుత్తూరు: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎస్టీయూ 2024 క్యాలెండర్‌ను ఎంఈఓ బాలసుబ్రమణ్యం ఆవిష్కరించారు. రాష్ట్ర కౌన్సిలర్ జయచంద్రన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ నిరంతర పోరాటం చేస్తోందని స్పష్టం చేశారు. అనంతరం ఎంఈఓను సత్కరించి డైరీలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ కె.మోహన్‌రెడ్డి, పుత్తూరు మండల శాఖ నాయకులు మునిరాములు, కేశవులు, వెంకటరమణ, రమేష్, చంద్రయ్య, నరసింహులు, శ్రీనివాసరాజు, వాసు, గోవర్దన్, వెంకటేశులు, యుగంధర్, రమేష్, రవి, మునిరత్నం, కుమార్, సుబ్రమణ్యం రాజు పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకోండి

కార్వేటినగరం: మండలంలో అర్హులైన వారు సదరం సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో మోహన్‌మురళి తెలిపారు. మండలంలో సదరన్ సర్టిఫికెట్ల కోసం వచ్చిన వారిని, ధ్రువపత్రాలను పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులు, ఇతర కారణాల వల్ల మానసిక ఎదుగుదల లేనివారు, మంచానికే పరిమితమైన వారు మాత్రమే అర్హులన్నారు. అర్హులను గుర్తించేందుకు మండల వ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేయనున్నట్లు వివరించారు. మండలంలోని పాతడేరాకండ్రిగకు చెందిన ఎర్రబ్బమండడి కుమారుడు చంద్రయ్య మతిస్థిమితం లేని కారణంగా వాళ్ల ఇంటికెళ్లి పరిశీలించారు. చంద్రయ్య పరిస్థితిని పరిశీలించిన అనంతరం సదరం సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఫిజియోథెరపీ



పిల్లలకు ఫిజియోథెరపీ చేస్తున్న అనుష

పాలసముద్రం : అంగవైకల్యం కలిగిన పిల్లలకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేస్తే వైకల్యాతం క్రమేణా తగ్గుతుందని ఎంఈఓ రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక భవిత కేంద్రంలో ఫిజియోథెరపిస్ట్ అనుష 9 మంది అంగవైకల్యం కలిగిన పిల్లలకు ఫిజియోథెరపీ చేశారు. పిల్లల తల్లిదండ్రులలో డాక్టర్ షాహీనా మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని అంగవైకల్యం కలిగిన పిల్లలు ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రీడాభివృద్ధే జగనన్న లక్ష్యం



జిమ్ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి రోజా

నిండ్ర: రాష్ట్రంలో క్రీడాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పర్యాటక, క్రీడల శాఖ మంత్రి రోజా అన్నారు. మండలంలోని కొప్పేడులో బుధవారం క్రీడాకారులకు అవసరమైన స్పోర్ట్స్ జిమ్ భవన నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. ఈ భవనాన్ని రూ.33.8లక్షలతో పూర్తి చేయనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దీప, ఎంపీడీవో అరుణ, కో-ఆప్షన్ సభ్యులు అనిల్, ఎంపీటీసీ విజేష్, మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, మాజీ ఎంపీటీసీ చెంచమ్మ పాల్గొన్నారు.

చెత్త సేకరణలో సహకరించండి

నగరి : మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సమ్మెచేస్తున్న నేపథ్యంలో మున్సిపల్ పరిధిలోని స్థానికులు వ్యాపార సంస్థలు చెత్తసేకరణలో సహకారం అందించాలని మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి వద్ద, వ్యాపార సంస్థల వద్ద పోగయ్యే చెత్తకుప్పలను వారు తమవద్దే బిన్‌లలో సేకరించి ఉంచాలన్నారు. మురుగు కాలువల్లోను, బహిరంగ ప్రదేశాల్లోను, రోడ్లపైనా చెత్తకుప్పలు పడవేయరాదన్నారు. సమ్మె ముగిసిన వెంటనే చెత్తను పారిశుధ్య సిబ్బంది సేకరించనున్నట్లు చెప్పారు. అప్పటివరకు పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



సావిత్రిబాయిపూలే వేషధారణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు



కార్వేటినగరం: సన్మానమందుకున్న ఉపాధ్యాయినులు

నగరి : మున్సిపల్ పరిధి చింతలపట్టెడ వినాయకపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిభాయ్ పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. సావిత్రిబాయ్ వేషధారణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అలరించారు. ఎంఈవో శ్రీదేవి మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే ఈ సమాజానికి చేసిన సేవలు, ఉపాధ్యాయినిగా సాధించిన విజయాలు, సంఘ సంస్కరణకు చేసిన కృషిని వివరించారు. వితంతు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసన్నరాజ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆదర్శ మహిళ

కార్వేటినగరం: మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ మహిళలు బయటకు రాని రోజుల్లో సావిత్రిబాయి పూలే మహిళా లోకంలో చైతన్యం నింపడానికి ఉపాధ్యాయురాలుగా మారిందని గుర్తు చేశారు. డీఎం పురం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కేశవులు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులను శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సీఎస్ లత, సరిత, లావణ్య, ఉపాధ్యాయులు హరిత, సరస్వతి, మాలతి, సుమతి, పీడీ తిరుమలరాజు పాల్గొన్నారు.



వెదురుకుప్పం: మహిళా ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

వెదురుకుప్పం: మండలంలోని పాతగుంట జెడ్పీ హైస్కూల్‌లో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులను దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.